

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 323 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 20, అక్టోబర్ 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# అంతులేని.. అప్పులభారం !

## ఆర్థిక సంక్షోభంలో తెలుగు రాష్ట్రాలు





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- అప్పులు పెరుగుతున్నాయి తిప్పలు ఎక్కువవుతున్నాయి
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టలేకపోతున్న ప్రజాప్రతినిధులు
- సమస్యలు తీర్చమని కోరితే తరిమి తరిమి బెదిరిస్తున్నారు
- సంక్షోభంలో రాష్ట్ర పాలనలు ఎవరి ఇష్టారాజ్యం వాళ్లదే
- వైద్యశాఖ సేవలలో వంద రకాల తిప్పలు
- రాష్ట్ర అప్పుల్లో ఎక్కడ కానరాని విద్యాశాఖ లాభాలు
- రిటైర్డ్ ఉద్యోగులు బెనిఫిట్స్ అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- ప్రైవేట్ విద్యాసంస్థల ఆస్తుల పన్నులు ఎటు పోతున్నాయి
- రాష్ట్రంలో దుబారా ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అప్పుల ఆర్థిక భారాన్ని అరికట్టడంలో తెలుగు రాష్ట్రాలు పూర్తిగా విఫలమైనాయని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు.అన్ని తెలిసిన నాయకులు ప్రజా ప్రతినిధులే రాజకీయాలపై పట్టున్నవాళ్లుగా ప్రభావితులమని ప్రచారం చేసుకుంటూ ఆర్థికంగా పెరుగుతున్న అప్పులను నియంత్రించాల్సింది పోయి అప్పుల కుప్పలను పెంచుతూ సామాన్య ప్రజలపై అప్పులకు సంబంధించిన పన్నుల భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన శాఖలుగా చెప్పుకునే విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి,తీవ్రమైన వెనుకంజలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పుల భారం పెరుగుతున్నప్పుడు అభివృద్ధి కూడా పెరగాలి గాని అప్పులు పెరుగుతూ అభివృద్ధి క్షీణిస్తుండడం రాష్ట్ర పాలనలో అవినీతి అక్రమాలకు దారితీస్తుందని తెలిపారు.అధికారికంగా అసెంబ్లీల సాక్షిగా ప్రవేశపెడుతున్న రాష్ట్ర బడ్జెట్ కు చెందిన ఆర్థిక సొమ్మును పలు శాఖల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన ప్రభుత్వాలు అత్యధిక సొమ్మును కాంట్రాక్ట్ పనుల కోసం కేటాయిస్తూ దారి మళ్లిస్తున్నాయని మనోవేదన చెందారు. కాంట్రాక్టు పనుల్లో కేవలం ప్రజాప్రతినిధులు నాయకులు మాత్రమే అభివృద్ధి చెందుతారని వ్యవస్థల కోసం పాటుపడినట్లయితే ప్రజలకు మేలు జరుగుతుందని అలాంటి ప్రజలకు మేలు జరిగే అభివృద్ధిని పెడచెవినబెడుతూ కాంట్రాక్టులను అభివృద్ధి చేసే క్రమంలో ప్రజా ప్రతినిధులను బలపరుస్తున్నట్లుగా ప్రభుత్వాల పాలన తీరు కండ్లకద్దినట్టు కనిపిస్తుంది అన్నారు.ప్రజలు ఎంతో కష్టపడి ప్రభుత్వాలను గెలిపించుకునేది కేవలం ప్రజా అభివృద్ధి



## యాదవులకు ప్రభుత్వంలో తగిన ప్రాతినిథ్యం సముచిత స్థానం కల్పిస్తాం

సీఎం రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ - ఎన్టీఆర్ స్టేడియంలో యాదవ సోదరులు శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నమ్మిన వారికోసం ఎంత

- మిగతా 3లో..

## 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది: సీఎం రేవంత్ రెడ్డి

మరింత వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వాతావరణం

బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ రేవంత్ రెడ్డి విమర్శలు

లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం అమలు చేశారన్న సీఎం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.



4

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక

మావోయిస్టులతో సంబంధాలు వెంటనే ‌ం తెంచుకోవాలని స్పష్టీకరణ

లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య

మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం

కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ

2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# అంతులేని అప్పుల భారం

మొదటి పేజీ తరువాయి

కోసమేనని ప్రభుత్వాలు గమనించే రోజులు ఎప్పుడు వస్తాయని వేగిరంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాజకీయ నాయకుల పిఏలు రాజకీయ నాయకుల ఓఎస్డిలు సామాన్య ప్రజలు అంటేనే విపరీతంగా చీదరించుకుంటున్నారని ప్రజలు ఓట్లేస్తే గెలిచిన నాయకులను కనీసం కల్వనివ్వకుండా ప్రజాసేవకు విరుద్ధమైన రాజకీయాలను ప్రేరేపించడంలో వీళ్లు మాత్రమే ప్రధాన భూమిక పోషిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాలు విపరీతమైన అప్పులు చేయడానికి కారణాలు ఏమైనా ఉండొచ్చు గాని అప్పులు చేసినంత అభివృద్ధి మాత్రం ఏ కోశానా కనిపించడం లేదన్నారు. ఇరు రాష్ట్రాలు ప్రజాసేవకు కట్టుబడి ఉన్నామని ప్రజలకు బాకీ ఉన్నామని సేవలందించడంలో ఎక్కడ వెనకాడ బోమని ఒక వైపు చెబుతూనే ప్రభుత్వంలోని ప్రధాన శాఖల వైఫల్యాలను దగ్గరుండి చూస్తూ పట్టించుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాలనను నెట్టివేస్తున్నారన్నారు. విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి మెరుగుపడిన నాడే ప్రభుత్వాల అభివృద్ధి అనేది బలపరచబడుతుందని తెలిసినప్పుడు. తెలుగు రాష్ట్రాల్లో విద్యా అభివృద్ధి కోసం కనీసం ఒక్కో రాష్ట్రం పదివేల కోట్లయినా కేటాయించి విద్యాభివృద్ధిపై చిత్తశుద్ధిని కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు చెల్లిస్తున్న వేలకోట్ల పన్నులను ఏం చేస్తున్నారని సూటిగా అడిగారు. లక్షల కోట్ల అప్పులు పెరుగుతుంటే విద్యార్థుల చదువులకు చెల్లించాల్సిన బకాయిలను ఎందుకు నిలుపుదల చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య సౌకర్యాల కోసం గ్రామస్థాయి ప్రజలు సామాన్య ప్రజలు అల్లాడుతూ ఉండగా రాష్ట్రవ్యాప్తంగా పేదవాళ్లకు అందాల్సిన వైద్యం అందకుండా ఆరోగ్య శ్రీ సేవలు కొరతగా సాగుతుండగా ప్రభుత్వ వైద్యశాలలో సరియైన వైద్య మౌలిక సదుపాయాలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ సకాలంలో వైద్యం పొందుకోలేక పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇరు రాష్ట్రాల వ్యాప్తంగా వైద్య శాఖల సేవలు అంతంత మాత్రమే కొనసాగుతుండడం ప్రజలు తట్టుకోలేకపోతున్నారని సాధారణ ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ప్రజలందరూ భావిస్తున్నారన్నారు. వైద్య శాఖలలో అందించబడుతున్న సేవలకు వంద రకాల మోసాలు జరుగుతూ ఒక వైపు కార్పొరేట్ వైద్యము కాసులతో కూడుకున్నదై ప్రభుత్వ వైద్యం పథనావస్థలో కొనసాగుతుండడంతో పేదల కందాల్సిన వైద్యానికి పొంతన లేకుండా సాగుతూ ప్రజలు ఎక్కడలేని తిప్పలు పడుతున్నారని ప్రజల ఇబ్బందులను పట్టించుకోలేకుండా వైద్య శాఖకు చెందిన అధికారులు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ వయోపరిమితి 61 సంవత్సరాలకు పెరిగిన నాటినుండి నేటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వాళ్లకు రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో రాక మానసిక వేదన పడుతూ ఆరోగ్యాలను దెబ్బతీసుకుంటూ ఆత్మహత్య చేసుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఒకవైపు ఉద్యోగులకు రక్షణ లేదు మరోవైపు రిటైరైన ఉద్యోగులకు భరోసా లేని పరిస్థితిలో తెలుగు రాష్ట్రాల పాలన కొనసాగుతుండడం బాధాకరమన్నారు. అవసరమైతే ఉద్యోగ వయోపరిమితిని తగ్గించైనా యదాస్థితికి తీసుకువచ్చి ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ను సకాలంలో అందించాలని సూచించారు. అదే పద్ధతిలో ఉద్యోగాల నియామకాల సంబంధించిన విషయాలలోనైతే చెప్పరాని మోసాలు జరుగుతున్నాయని నిరుద్యోగ యువత తీవ్రంగా హెచ్చరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాల పారదర్శకత ఉద్యోగ నియమాకాలను సక్రమంగా నిర్వహించడంతోపాటు అక్రమాలు జరగకుండా ఉద్యోగాలు కల్పించాలన్నదే నిరుద్యోగ యువత భావిస్తున్నారని అలాంటి సందర్భాలలో ప్రభుత్వాలు అరకొర ఉద్యోగాలను కల్పిస్తూ వాటిలో కూడా తీవ్రమైన అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడం విద్యార్థి మేధావులు నిరుద్యోగ యువకులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని అలాంటి సక్రమం లేని ఉద్యోగ నియామకాల వల్ల ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున దెబ్బ పడే ఆస్కారం లేకపోలేదని హెచ్చరించారు. గతంలో ఉపాధి హామీ పనుల విషయంలో గ్రామ గ్రామాన వందలేసి మంది ప్రజలకు పనులు లభించేవని ప్రస్తుతం అలాంటి పరిస్థితులు మరుగున పడుతున్నాయని బాధ వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల్లో గ్రామస్థాయి పాలనలు అభివృద్ధి చెందగలిగినట్లయితే రాష్ట్రాల పరిపాలనకు డోకా ఉండదని తెలిసినప్పటికిని గ్రామస్థాయి అభివృద్ధిని గాలికి వదిలేసిన ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అభివృద్ధిలో ఎప్పుడూ లేని నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. అన్ని తెలిసిన నాయకులు ప్రజా ప్రతినిధులు వ్యాపారాల అభివృద్ధి కోసం వెంపర్లాడతూ ఆగమవుతున్నారని దానివల్ల నాయకుల సేవలు పూర్తిగా లోపించబడుతూ ప్రజాసేవ ఆటంకపరచబడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల్లో దుబారా ఖర్చులు విపరీతంగా పెరిగిపోతూ అభివృద్ధిని కుంటుపడేస్తుందన్నారు. ప్రభుత్వాల అధికార కార్యక్రమాలకు లెక్కలేనంత సొమ్మును ఖర్చు చేస్తూ ఉండడం కూడా ఒక రకంగా ఆర్థికమైన అప్పుల భారం పెరగడానికి కారణాలవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతున్న సొమ్ము తగ్గించబడుతుందని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పును నామూషిగా భావించేది పోయి గొప్పతనంగా భావిస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. నాయకుల ఆస్తులు పెరగడం హద్దులు లేకుండా పోతుండడంతో పేద ప్రజలు అనుభవిస్తున్న చెల్లించాల్సి వస్తున్న పన్నుల అప్పు భారం కూడా పెద్ద స్థాయిలో పెరిగిపోతుందని దానిని తగ్గించాలంటే నాయకులైన ప్రజాప్రతినిధులైన నాణ్యమైన పరిపాలనను కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉండాలని గుర్తు చేశారు.



# లివర్ దెబ్బతినేది ఇందుకేనట..

## ఆ ఒక్క పదార్థం యమడేంజర్.. అదేంటంటే

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలు ఉన్నాయి.. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం ముఖ్యం.. కానీ, కాలేయం తరచుగా నిర్లక్ష్యం చేయబడుతుంది. ఇది శరీరాన్ని శుభ్రపరిచే కర్మాగారంలా పనిచేస్తుంది. లివర్ (కాలేయం) ప్రాథమిక విధులు రక్తాన్ని శుద్ధి చేయడం, విషాన్ని తొలగించడం, పోషకాలను జీర్ణం చేయడంలో సహాయపడటం, శక్తిని నిల్వ చేయడం.. అయితే, నేటి బిజీ జీవితం.. జంక్ ఫుడ్ నిండిన జీవనశైలి కాలేయంపై ముఖ్యంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. 2023 డేటా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 2 మిలియన్ల మంది కాలేయ వ్యాధితో మరణిస్తున్నారు. అంటే ప్రతి 25 మరణాలలో ఒకరు కాలేయం దెబ్బతినడం వల్ల మరణిస్తున్నారు. ఈ సంఖ్య యువతలో క్రమంగా పెరుగుతోంది. ఒక నివేదిక ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో మాత్రమే సుమారు 4.5 మిలియన్ల మందికి కాలేయ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. భారతదేశంలో, ఫ్యాటీ లివర్ %-% సిర్రోసిస్ కేసులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఈ సందర్భంలో, ఒక అమెరికన్ వైద్యుడు కాలేయ ఆరోగ్యం గురించి హెచ్చరికలు జారీ చేశాడు. కాబట్టి, కాలేయం దెబ్బతినకుండా.. కాలేయ ఆరోగ్యానికి ఎలాంటి పదార్థాలు నివారించాలో తెలుసుకుందాం..

**అమెరికన్ వైద్యుడి హెచ్చరిక..**

ఈ రోజుల్లో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (నాఫల్డ్) అనే వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ వ్యాధి మద్యం సేవించడం వల్ల కాదు, సరైన ఆహారం తీసుకోకపోవడం.. జీవనశైలిలో తప్పుడు ప్రభావం చూపుతుంది. అమెరికన్ లివర్ ఫౌండేషన్ ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో ప్రతి నలుగురిలో ఒకరు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి కాలేయంలో కొవ్వు క్రమంగా పేరుకుపోవడానికి కారణమవుతుంది.. దీని వలన లివర్ పనితీరు దెబ్బతింటుంది. చికిత్స చేయకపోతే, ఇది కాలేయ వైఫల్యం లేదా క్యాన్సర్ వంటి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది.

ఇప్పటివరకు, నెయ్యి, వెన్న లేదా మాంసం వంటి భారీ ఆహారాలు కాలేయానికి అత్యంత హానికరం అని ప్రజలు భావించారు. కానీ ప్రఖ్యాత అమెరికన్ ఫంక్షనల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ అడ్రియన్ స్నైడర్ వేరే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఇటీవలి వీడియోలో, కాలేయానికి అత్యంత ప్రమాదకరమైనది నూనె లేదా మాంసం కాదు, అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ అని ఆయన వివరించారు.


**అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ (హెఫక్స్) అంటే ఏమిటి?**

హెఫక్స్ అనేది ఒక రకమైన కృత్రిమ చక్కెర.. దీనిని సాధారణంగా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాలకు తీపి కోసం కలుపుతారు. ఇది ముఖ్యంగా శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్, కుకీలు, కేకులు, క్యాండీ, బ్రేక్‌ఫాస్ట్ తృణధాన్యాలు, రెడీమేడ్ సాస్‌లు, జ్యూస్‌లు, ఫ్లేవర్డ్ పెరుగులలో కనిపిస్తుంది. హెఫక్స్ కాలేయంలో గ్లూకోజ్ కంటే చాలా వేగంగా కొవ్వుగా మారుతుందని డాక్టర్ స్నైడర్ వివరించారు.. ఇది కాలేయాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది.

ఫ్రక్టోజ్ అనేది పండ్లు కూరగాయలలో లభించే సహజ చక్కెర.. కానీ హెఫక్స్ లేదా ప్యాక్ చేసిన చక్కెర వంటి కృత్రిమ ఫ్రక్టోజ్ హాని కలిగించే చక్కెర. మీరు ఈ రకమైన ఫ్రక్టోజ్‌ను పెద్ద పరిమాణంలో తినేటప్పుడు, అది పేగు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇంకా ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తుంది.. కాలేయంలో కొవ్వు నిల్వను కలిగిస్తుంది. కాలేయ వాపు నష్టాన్ని కలిగిస్తుంది. అందుకే హెఫక్స్. కాలేయానికి అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది.

**కాలేయాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయాలి?**

డాక్టర్ స్నైడర్ అనేక ఇతర ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మీరు మీ కాలేయాన్ని దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, మీరు కొన్ని అలవాట్లను మార్చుకోవాలి. శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ జ్యూస్‌లు, ఎనర్జీ డ్రింక్స్, కేకులు, బిస్కెట్లు, క్యాండీలు, ప్రాసెస్ చేసిన స్నాక్స్, రెడీమేడ్ డ్రెస్సింగ్‌లు, చిల్లీ సాస్, టొమాటో సాస్, మితిమీరిన తీపి.. అలాగే. రుచిగల పెరుగును నివారించండి. తాజా పండ్లు కూరగాయలు తినండి.. తాజా ఇంట్లో తయారుచేసిన భోజనం తినండి. పుష్కలంగా నీరు త్రాగండి. ప్రతిరోజూ కొంత వ్యాయామం చేయండి.. మద్యం పొగాకుకు దూరంగా ఉండండి.



# వరంగల్‌లో ప్రైవేట్ జాబ్ మేళా

## షిర్ని అగ్రి లాబ్స్ లో 76 ఉద్యోగాలు

జై భీమ్ న్యూస్ (వరంగల్)

వరంగల్ జిల్లా ఉపాధి మార్పిడి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రైవేట్ రంగ ఉద్యోగాల నియామక మేళా నిర్వహించనున్నారు. ఈ మేళా అక్టోబర్ 23, 2025 (గురువారం) ఉదయం 11:00 గంటలకు వరంగల్ ప్రభుత్వ ఐటీఐ (బాయ్స్), ములుగు రోడ్, హనుమకొండలో జరగనుంది. ఈ మేళా ద్వారా శ్రీని అగ్రి లాబ్స్ సంస్థలో ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులకు నియామకాలు చేపట్టనున్నారు. మొత్తం 76 ఖాళీలు ఉన్నాయని, పురుషులు మరియు మహిళలు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఉపాధి అధికారి బి.శైలజ తెలిపారు. అభ్యర్థులు కనీసం ఎస్ఎస్సి, ఇంటర్ లేదా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. వయసు పరిమితి 18 నుండి 45 సంవత్సరాలు మధ్యగా ఉండాలి. ఎంపికైన వారికి నెలవారీ వేతనం 15,000 ం 3,000 (టీఎ ం డిఎ) చెల్లించబడుతుంది. ఉద్యోగ స్థలాలు వరంగల్, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల్లో ఉంటాయి. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఫోటోలు మరియు ఆధార్ కార్డు వంటి పత్రాలతో ప్రత్యక్షంగా హాజరుకావాలని ఉపాధి కార్యాలయం విజ్ఞప్తి చేసింది. వివరాల కోసం అభ్యర్థులు మొబైల్ నంబర్ 9121075429 లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.





# మానసిక దివ్యాంగ చిన్నారులు





జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :

దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి డా. కడియం కావ్య హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకుని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి వచ్చి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన దీపాలను అందజేసి ఎంపీ కి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య వారి ఆరోగ్యం, అభ్యాసం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, దీపావళి అనేది చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగ మాత్రమే కాదు, మన హృదయాల్లో ప్రేమ, ఆనందం వెలిగించే ఉత్సవం అన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు దీపమెలా ప్రకాశిస్తుందో, ప్రతి మనసులోనూ సానుభూతి, స్నేహం వెలగాలని ఈ పండుగ మనకు బోధిస్తుందన్నారు. ఈ రోజు మానసిక దివ్యాంగ చిన్నారులు అందజేసిన దీపాలు తన మనసులో ప్రత్యేక వెలుగుని నింపాయన్నారు. వారి చిరునవ్వులు నిజమైన దీపావళి వెలుగుల్లా అనిపిస్తున్నాయి అని అన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సమాజంలో సగౌరవంగా జీవించే వాతావరణం ఏర్పడేందుకు అందరూ తోడ్పడాలని ఎంపీ పిలుపునిచ్చారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం ఫౌండర్ రామలీల, ఈసీ మెంబర్ కళ్యాణ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మడికొండ బ్రదర్స్



జై భీమ్ న్యూస్ (పరకాల)

పరకాల మున్సిపల్ మాజీ వైస్-చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ దశదినకర్మ కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల ప్రొఫెసర్. మొలుగురి శ్రీనివాస్ సతీమణి. మొలుగురి శ్రీదేవి ప్రథమ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని, వారి చిత్రపటాలకు నివాళులు అర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్, వెంట పాల్గొన్న బొజ్జం సాయి, మేకల వినయ్ కుమార్.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

జై భీమ్ న్యూస్ వరంగల్



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని ఎంపీ పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# బీసీ జేఏసీ బంద్ లో పాల్గొన్న సకల జనులకు కృతజ్ఞతలు

**తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ జేఏసీ బంద్**
**బీసీ జేఏసీ బంద్ బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమే**
**బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో బలోపెతం చేస్తాం**



**జై భీమ్ న్యూస్, (హన్మకొండ) :**

42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో ఉద్యమం కొనసాగిస్తాం.బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే లక్ష్యంగా ఏర్పడ్డ రాష్ట్ర బీసీ జేఏసీ నిన్న "బంద్ ఫర్ జస్టిస్" పేరు తో బంద్ కు పిలుపునివ్వడంతో.. స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న సకల జనులందరికి బిసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హన్మకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిసి జేఏసీ ఇచ్చిన బంద్ లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలకు, అన్ని బీసీ కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు, విప్లవ సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, మహిళా సంఘాలకు, వ్యాపార, వాణిజ్య వేత్తలకు, సినిమా థియేటర్ల యజమానులకు, విద్యాసంస్థల యజమానులకు, యావత్ తెలంగాణ సమాజానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీసీ జేఏసీ బంద్ తెలంగాణా ఉద్యమం తరహాలో జరిగిందని, బీసీ జేఏసీ బంద్ బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనన్నారు. బీసీ ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్ళి బీసీలను చైతన్య పరచి, గ్రామీణ స్థాయిలో బీసీ ఉద్యమాన్ని బలోపెతం చేస్తామన్నారు. ఓటు మనదే..సీటు మనదే.. రాజ్యాధికారం మనదే అనే విధంగా బీసీలందరినీ సంఘటితం చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు ఈ బీసీ జేఏసీ కృషి చేస్తుందన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై, తమ పోరాటం కొనసాగుతుంది అని వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపెల్లి రఘుపతి, వైస్ చైర్మన్ లు దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభరాణి, కో ఆర్డినేటర్ గాజు యుగేందర్ యాదవ్, తంగళ్ళపల్లి రమేష్, ప్రచార కార్యదర్శి అరేగంటి నాగరాజు గౌడ్, చాగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా హనుమకొండ జిల్లా ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు.చీకటిని తరిమికొట్టి, వెలుగును ఆహ్వానించే ఈ పండు గ అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ పండుగ సందర్భంగా లక్ష్మీదేవి ఆశీస్సులు మీ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలగాలని ఆకాంక్షించారు.ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి.

# కాజీపేట బోడగుట్టలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు

**కాజీపేట జై భీమ్ న్యూస్**

కాజీపేట బోడగుట్టలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల దరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బోడగుట్ట మాల సంఘం అధ్యక్షుడు రామిళ్ల శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల సదానందం, ఎల్ల స్వామి, శివకృష్ణ, రాజేష్, రోహిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపురం రామచందర్, కొరివి అనిల్, మంచాల స్వామి చరణ్, మగ్గిడి యాదగిరి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంకేశ్వరపురం రామచందర్ మాట్లాడుతూ – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి సమానత్వం, స్వాభిమానం నేర్పిన మహానుభావుడు. ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని అన్నారు. ప్రతి నెల మొదటి ఆదివారం నాడు బోడగుట్టలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలదరణ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాల సంఘం అధ్యక్షుడు రామిళ్ల శేఖర్ బాబు మాట్లాడుతూ – డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా భారత ప్రజలకు గౌరవప్రదమైన జీవనానికి బాటలు వేసారు. ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే సమాజ ప్రగతి సాధ్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు, మాల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై భీమ్ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.



# యాదవులకు ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం సముచిత స్థానం కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వివేక్ వెంకటస్వామి , వాకిటి శ్రీహరి , హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రెవెన్యూ సర్వేయర్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటితో ఎమ్మెల్యే నాగరాజు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను ప్రజా ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ఆదివారం 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలోపెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించాం. దీనికి పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చాం వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారు. వీరికి నేడు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేయడం జరిగింది. నాడు జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదాబైనామాల తదతరాల విషయంలో నిర్లక్ష్యం వహించినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయి వీటిని మన ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోంది. చిన్న అవకతవకలు జరగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకుండా ప్రజా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని లైసెన్స్‌డు సర్వేయర్లకు మంత్రి పొంగులేటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, లైసెన్సుడ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యమార్గంలో నడవాలి

**ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక భద్రకాళి దేవస్థానం**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**


పురాతన చారిత్రక క్షేత్రం వరంగల్ భద్రకాళి దేవస్థానం ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా మారి భక్తులను దైవస్ఫూర్తితో ముంచెత్తుతోంది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు పీఠాధిపతులను ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహామండలేశ్వర్ భద్రకాళి అమ్మవారి సన్నిధిలో దేశ ప్రజల శాంతి, ఐక్యత, ధర్మాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక ప్రవచనామృతాన్ని అందిస్తూ మహామండలేశ్వర్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారు సాక్షాత్ శక్తిస్వరూపిణి. ఆమె కృప లభిస్తే ధైర్యం, జ్ఞానం, కరుణ కలుగుతాయి. భక్తులు భయం లేకుండా సత్యమార్గంలో నడవాలి. సనాతన ధర్మం నిలిచే చోటే ఆధ్యాత్మిక వెలుగు ప్రసరిస్తుంది. భద్రకాళి దేవస్థానం వంటి పవిత్ర క్షేత్రాలు దేశంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి మార్గదర్శకాలు అవుతున్నాయి. ధర్మం, శాంతి, సేవ అనే మూడు సూత్రాలే మన జీవితానికి పునాది కావాలి. సత్యం, న్యాయం, ప్రేమతో జీవించినప్పుడు భగవంతుని అనుగ్రహం లభిస్తుంది. భద్రకాళి అమ్మవారి ఆలయంలో పీఠాధిపతుల దర్శనంతో భక్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ అధికారులు, అర్చకులు మఠాధిపతులను దర్శించి ఆశీర్వచనాలు పొందారు. మఠాధిపతుల ధర్మ ప్రచార యాత్ర వరంగల్ నుంచి ప్రారంభమై, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్ర ద్వారా గ్రామాలు, పట్టణాల్లో సనాతన ధర్మం, ఆధ్యాత్మిక చైతన్యం, సేవా భావాన్ని వ్యాప్తి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.



# దీపాల వెలుగులో దైవ జ్ఞానాన్ని దర్శించండి

**పూజ శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ సద్గురు భవాని దశమహావిద్యాసహిత మానసా దేవి ప్రత్యంగిరా దేవి ఉపాసకులు**

**వరంగల్ జై భీమ్ న్యూస్**



ప్రతి ఇంటిలో వెలుగుల కాంతులతో, ఆనందంతో నిండిపోయే దీపావళి పండుగను పురస్కరించుకొని, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు లక్ష్మినారాయణ గురూజీ ప్రజలకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. గురూజీ మాట్లాడుతూ ు దీపావళి అనేది కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదు, ఇది మన హృదయాల్లోని చీకటిని తొలగించి దైవజ్ఞానపు వెలుగును ప్రసరించే ఆధ్యాత్మిక పండుగ అని పేర్కొన్నారు. ప్రతి దీపం వెలిగినప్పుడు అది కేవలం గది వెలిగించదు, మన ఆత్మను కూడా ప్రకాశింపజేస్తుందని చెప్పారు.

**దీపావళి యొక్క ఆధ్యాత్మిక విశిష్టత..**

లక్ష్మినారాయణ గురూజీ వివరించారు ు దీపావళి అనేది పాపం మీద పుణ్యం, చీకటి మీద వెలుగు, అజ్ఞానం మీద జ్ఞానం, దుఃఖం మీద ఆనందం సాధించిన విజయానికి ప్రతీక. ఈ పండుగ మనలోని చెడు భావాలను ు అహంకారం, అసూయ, ద్వేషం, మమకారం ు వీటిని దహనం చేసి, ప్రేమ, క్షమ, దానం, ధర్మం అనే సద్గుణాల దీపాలను వెలిగించమని సందేశం ఇస్తుందని చెప్పారు. అలాగే శ్రీరామచంద్రుని ఆదర్శాన్ని ప్రస్తావిస్తూ, లంక యుద్ధంలో రాక్షసత్వాన్ని జయించి, సత్యం మరియు ధర్మాన్ని స్థాపించిన శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన రోజే దీపావళి. ఆ రోజు వెలిగించిన దీపాలు సత్యం మీద అసత్యానికి గెలుపు సూచనగా నిలిచాయి" అన్నారు.

**జీవితానికి మార్గదర్శక పండుగ..**

గురూజీ చెప్పారు ు ప్రతి దీపం మనలోని కొత్త ఆరంభానికి ప్రతీక. మన హృదయం ఒక ఆలయం అయితే, మన మంచితనం ఆ ఆలయంలో వెలిగే దీపం కావాలి. ఆ దీపం నూనెతో కాకుండా మన విశ్వాసం, భక్తి, ప్రేమతో వెలగాలి. దీపావళి మనకు భౌతిక వెలుగుతో పాటు ఆత్మిక కాంతిని ప్రసాదిస్తుంది. ఇంకా ఆయన చేర్చారు ు మనలోని అహంకారం, అసూయ, ద్వేషం వంటి రాక్షస భావాలను దహనం చేయడం ద్వారా మనం నిజమైన దీపావళిని జరుపుకున్నట్లవుతుంది. మన సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం, సోదరభావం వెలుగులు వ్యాపించాలి.

**శాంతి, సత్సంకల్పాల దీపాలు వెలిగించండి..**

చివరగా గురూజీ ప్రజలకు ఆశీర్వచనాలు అందిస్తూ – ఈ దీపావళి ప్రతి ఇల్లు వెలుగులతో నిండిపోవాలి, ప్రతి మనసు ప్రేమతో, శాంతితో ప్రకాశించాలి. మీ హృదయాల్లో దైవజ్ఞానదీపం ఎల్లప్పుడూ వెలుగుతూ ఉండాలి. ఇదే నిజమైన దీపావళి %-% అజ్ఞానంపై జ్ఞానానికి, చీకటిపై వెలుగుకు, ద్వేషంపై ప్రేమకు గెలుపు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**




దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలందరికి శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాలను విజయవంతం చేయండి

చొల్లేటి కృష్ణమాచార్యులు
కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వహణ కమిటీ




**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

నవంబర్ 16న నిర్వహించే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు పిలుపునిచ్చారు.ఆదివారం సురేష్ హాండీ క్రాఫ్ట్స్ ముందు కార్తీక వన భోజనాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెందోట సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్తీక వన భోజనాల కరపత్రాలను ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కృష్ణమాచారి మాట్లాడుతూ వరంగల్ రంగశాయిపేట మై మాస్టర్ స్కూల్ వెనుక ప్రాంతంలో ఉన్న మామిడి తోటలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాల కార్యక్రమం నవంబర్ 16న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో వేలాదిమంది విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మీయులు కుటుంబాలతో సహ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా), ఓరుగల్లు విశ్వ బ్రాహ్మణ డాక్టర్స్ అసోసియేషన్,ఓరుగల్లు విశ్వ బ్రాహ్మణ అడ్వకేట్స్ అసోసియేషన్, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ అర్చక పౌరోహిత సంఘం,ఖిలా వరంగల్ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ పరపతి సంఘం,శంభుని పేట విశ్వకర్మ యజ్న కమిటీ, తదితర విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మల కార్తీక వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వహణ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ అదే రోజు ఉదయం 8 గంటలకు సమాజ మార్గదర్శి, కాలజ్ఞాన తత్వాలు బోధించి సర్వధర్మ సమభావన చాటిన మహనీయులు శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవింద మాంబల కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. మహిళలకు, పిల్లలకు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు 2024-2025 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి విద్యార్థినీ విద్యార్థులకు విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఆధ్వర్యంలో నగదు పారితోషకాలు అందించనున్నట్లు బాధ్యులు తెలిపారు. అనంతరం కార్తీక వన భోజనాలు వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇంత గొప్ప కార్యక్రమంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఉన్న సమస్త విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు,రాష్ట్ర జిల్లా సంఘాల నాయకులు తదితరులు వేలాదిగా పాల్గొని పై కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు ఓరుగల్లు శ్రీ చక్ర పురాదీశ్వరీ శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలో కార్తీక వన భోజనాల కరపత్రాలను అమ్మవారి వద్ద పెట్టి పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్లు అలుగోజు కృష్ణమూర్తి, వీణవంక సదానందం,తూముగంటి హరినాద్,బండ్లోజు నరసింహచారి, శ్రీరామోజు నాగరాజా రావు,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,శ్రీ రామోజు నాగ సోమేశ్వరాచారి, మండలోజు జగన్,సిద్దోజు వీరన్న,డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య,ఆకోజు సురేందర్ రావు,పానుగంటి శ్రీధర్,మహారాజ భరత్,తుమ్మెనేపల్లి రవీంద్రా చారి, కొత్తగట్టు బ్రహ్మం, పొలోజు భాస్కరా చారి,కొక్కొండ రాధాకృష్ణ,మహేశ్వరం బిక్షపతి,తంగెళ్ళ పల్లి శ్రీనివాస్, పంచనాల శ్రీధర్,కొండోజు సతీష్, శ్రీపాద శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగుపై పోలీసుల ఉక్కుపాదం.. 380 మొక్కల స్వాధీనం



**జై భీమ్ న్యూస్ (కొమురం భీమ్ ఆసిఫాబాద్)**

జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. ఈ దిశగా శనివారం వాంకిడి మండలంలోని చిచ్పల్లి గ్రామ శివారులో పోలీసులు సోదాలు నిర్వహించి గంజాయి సాగును బహిర్గతం చేశారు. ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలోని సెర్చ్ టీం పత్తి చేనులో సాగు చేస్తున్న 380 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుంది. ఈ సాగు మాడావి నాగేష్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ు జిల్లాలో గంజాయి సాగు, రవాణా, అమ్మకాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పోలీసులు గంజాయి మొక్కలను ధ్వంసం చేసి, నాగేష్పై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ చర్యతో గ్రామ ప్రజలు పోలీసుల కృషిని ప్రశంసించారు.

## పమ్సె అథ్లెట్ విభాగంలో బంగారు పతకం గెలిచిన హనశ్రీ, ఎస్

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



కర్ణాటక రాష్ట్రంలోనీ బెంగళూరు నగరంలో కోరమంగళ ఇండోర్ స్టేడియంలో 12-10-2025 ఆదివారం రోజున కర్ణాటక రాష్ట్ర టైక్వాండో టోర్నమెంట్-2025లో ఘనంగా ముగిసింది. ఈ అథ్లెట్ పోటీల్లో బెంగళూరులోని కె. ఆర్. రోడ్లోని పాంథర్స్ టైక్వాండో అకాడమీ (ర) నుండి అథ్లెట్ అయిన హనశ్రీ .ఎస్, బాలికలఅండర్-6 పమ్సె విభాగంలో బంగారు పతకాన్ని మరియు క్యోరుగి/ఫైట్ విభాగంలో రజత పతకాన్ని గెలుచుకుంది అని కోచ్ సతీష్ కుమార్ .ఎస్ తెలిపారు.

## పారా త్రోబాల్ క్రీడాకారిణి అర్చనకు కేటీఆర్ భరోసా

సామాన్యులకు కొండంత అండగా రామన్న



**జై భీమ్ న్యూస్ (రాజన్న సిరిసిల్ల జిల్లా)**

రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేట గ్రామానికి చెందిన పారా త్రోబాల్ క్రీడాకారిణి మిట్టపల్లి అర్చన క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచి, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారత్ తరపున శ్రీలంకలో జరగబోయే పారా త్రోబాల్ టోర్నమెంట్లో పాల్గొనే అర్హత సాధించింది. అయితే ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంతో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) స్పందించి ఆమెకు ఆర్థిక సహాయం, క్రీడా పరికరాలు అందజేసి మానవతా హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. పేద కుటుంబానికి చెందిన అర్చన చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి కనబరిచింది. కుటుంబ పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా, కష్టాలను తట్టుకుని తన ప్రతిభతో ఖేలో ఇండియా, నేషనల్ లెవెల్ పారా త్రోబాల్ పోటీల్లో రాణించి అనేక అవార్డులు అందుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశం లభించడం ఆమె కృషికి ప్రతీకగా నిలిచింది. అర్చన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన వెంటనే కేటీఆర్ “అన్నా అంటే చాలు నేనున్నానంటూ భుజం తట్టి ప్రోత్సాహిస్తాడు అన్న నినాదానికి తగ్గట్టుగా తక్షణం సాయం అందించి, ఆమె కలలకు కొత్త వెలుగు నింపారు. స్థానిక క్రీడాభిమానులు, ప్రజలు కేటీఆర్ సానుభూతి గుణాన్ని అభినందిస్తూ, రామన్న అంటేనే ఒక భరోసా... సామాన్యులకు కొండంత అండ” అని ప్రశంసలు కురిపించారు. అర్చన తల్లిదండ్రులు కూడా కేటీఆర్కు ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన సహాయంతో తమ కుమార్తె భారత్ తరపున మరిన్ని విజయాలు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## వరంగల్కు తరలివెళ్లిన చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ నాయకులు




**చౌటుప్పల్: జై బీమ్ న్యూస్**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై అనాగరిక దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో త్వరలోనే హైదరాబాద్ వేదికగా జరగబోయే పోరాటాల కోసం వరంగల్ వేదిక గా అదివారం రోజు జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చౌటుప్పల్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది.తరలి వెళ్ళినా వారిలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, వికలాంగుల సంఘం మండల నాయకులు గడ్డం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ కిరణ్ కుమార్ ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**




లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.లక్ష్మీదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు నింపాలని కోరుతూ ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా, ఐకమత్యంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.

## కరెంట్ మీటర్లో పాము

### విద్యుత్ అధికారికి తృటిలో తప్పిన ప్రమాదం

**జై భీమ్ న్యూస్ (మహబూబాబాద్)**



డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారికి ప్రమాదం నుంచి తృటిలో తప్పిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం ఉదయం రొటీన్ తనిఖీలలో భాగంగా ఒక ఇంటి వద్ద ఉన్న కరెంట్ మీటర్ రీడింగ్ తీసుకునేందుకు వెళ్లిన విద్యుత్ అధికారి మీటర్ బాక్స్ను తెరవగానే పాము బయటకు రావడంతో అతను గబగబా వెనక్కి వెళ్లిపోయాడు. ఆశ్చర్యానికి గురైన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని గమనించారు. పామును చంపడానికి ప్రయత్నించగా అది పొలాల వైపు పారిపోయింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. పాములు తరచుగా మీటర్ బాక్స్లలోకి దూరే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. అధికారుల ప్రకారం, వర్షాకాలం తర్వాత పాములు పొడిబారిన ప్రదేశాల నుంచి చల్లని కోణాల కోసం ఇళ్ల దగ్గర, మీటర్ బాక్స్ల వద్దకు వస్తాయని తెలిపారు. కాబట్టి వినియోగదారులు తమ ఇళ్ల వద్ద ఉన్న మీటర్ బాక్స్ల చుట్టుపక్కల చెత్త, గడ్డి, కంచెలు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్థానికులు ఈ సంఘటనపై మాట్లాడుతూ ు మీటర్లో పాము ఉందని ఎవరు ఊహించలేదు. కరెంట్ సిబ్బంది సకాలంలో వెనక్కి తప్పుకోవడం వల్ల ప్రమాదం తప్పింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. ఈ ఘటనతో గ్రామస్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అధికారులు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ‘ఎక్స్’ వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. “తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్తోనే ఆగిపోవు” అని బండి సంజయ్ తన పోస్ట్లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. “సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు” అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు.

# చెడుపై మంచి సాధించడమే నరకాసుర వధ ముఖ్య ఉద్దేశ్యం





**నగర మేయర్ గుండు సుధారాణి**
**నరకాసుర వధ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మేయర్.**
**టపాసుల స్విచ్ ను ఆన్ చేసి ప్రారంభించిన మేయర్**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

చెడు పై మంచి సాధించడమే నరకాసుర వధ ముఖ్య ఉద్దేశ్యం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయం వ్యక్తం చేశారు.వరంగల్ పరిధి ఉర్సు రంగులీలా మైదానం లో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన నరకాసుర వధ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై సభ కార్యక్రమాన్ని శ్రీకృష్ణ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ లో నరకాసుర వధ అనంతరం కేదారేశ్వర నోములు నిర్వహించుకుంటారని అసుర శక్తులు మానవ ప్రయత్నాలను విఫలం చేస్తారని సాధన చేయడం ద్వారా వాటిని జయించ వచ్చునని పాపాన్ని నాశనం చేసుకొని పుణ్యాన్ని సంపాదించుకోవాలని మనుషుల్లో ఉన్న ఈర్ష్య అసుర నశించిపోవడమే నరకాసుర వధ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ప్రపంచం సనాతన ధర్మాన్ని ఆచరించడానికి ఆసక్తి చూపుతున్నారని ప్రతి మాతృమూర్తిలో అమ్మ ను దర్శించాలని శాస్త్రాలు సాంప్రదాయాల పట్ల గౌరవం కలిగి ఉండాలని ఈ సందర్భం గా మేయర్ ఉద్ఘటించారు.ఈ సందర్భం గా వివిధ పాఠశాల పిల్లల చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు నరకాసుర వధ విశిష్టత ను దీపావళి పండుగ ప్రశస్తాన్ని వివరించారు.అనంతరం మేయర్ నరకాసుర ప్రతిమకు అమర్చిన టపాసుల స్విచ్ ను మీట నొక్కి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు మరుపల్ల రవి పల్లం పద్మ భోగి సువర్ణ సురేష్ పోశాల పద్మ భద్రకాళి శేషు నరకాసుర వధ ఉత్సవ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరూ విప్లవ ద్రోహులే.. శిక్ష తప్పదు

**మావోయిస్టు కేంద్ర కమిటీ సంచలన లేఖ**



**జై భీమ్ న్యూస్ (ఏటూరు నగరం) :**

దేశంలో మావోయిస్టుల లొంగుబాట్లు జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. లొంగుబాట్లపై మావోయిస్టు కేంద్ర కమిటీ తాజాగా లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో పోలీసులు ఎదుట లొంగిపోయిన వారికి ప్రజలకే బుద్ధి చెబుతున్నారని హెచ్చరించడం సంచలనంగా మారింది. ఇటీవల మావోయిస్టుల కీలక నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలు పోలీసులు ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ స్పందించింది. తాజాగా అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది.ఈ లేఖలో లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది.లి విప్లవ ద్రోహులుగా మారి శత్రువులు ఎదుట లొంగిపోయిన ఇద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారు. అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. అలాగే, 2018లో ఒకసారి పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది.అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలాన్ని లేవనెత్తారు.ఆయుధాలను వదిలిపెట్టడంపై మల్లోజుల వితండవాదాన్ని తెరపైకి తెచ్చారు. లిఇప్పుడు లొంగిపోతున్న వ్యవహారం.పార్టీకి తాత్కాలిక నష్టం మాత్రమే.ప్రాణ భీతితో ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ..పార్టీకి నష్టం కలిగితే ప్రజలే బుద్ధి చెబుతారు. కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల లొంగిపోయాడు అని రాసుకొచ్చింది. ప్రస్తుతం లిలేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.

## మద్యం షాపుల దరఖాస్తులకు 23 వరకు గడువు పొడిగింపు

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

బీసీ బంద్, బ్యాంకులు బంద్ లతో వరుస సెలవుల కారణంగా మద్యం షాపులకు దరఖాస్తులు వేసే ఉత్సాహకులు డి.డి లు తియ్యడానికి బ్యాంకు పనిదినాలు లేకపోవడం తో టెండర్ లు వెయ్యలేదు అని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువు పెంచుతున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ నెల 23న కలెక్టర్ల సమక్షంలో జరగాల్సిన మద్యం షాపుల డ్రా ను వాయిదా వేస్తున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ తెలిపారు. ఈనెల 23 వరకు మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించను న్నామని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రాలు తీయనున్నట్లు పేర్కొన్నారు.

## నా శరీరానికి 119 కుట్లు పడ్డాయి...

**షాకింగ్ నిజం చెప్పిన హీరో విశాల్!**
**ఒంటిపై 119 కుట్లు ఉన్నాయని వెల్లడించిన హీరో విశాల్**
**డూప్ లేకుండానే అన్ని స్టంట్లు చేస్తానన్న నటుడు**
**'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పాడ్‌కాస్ట్ ప్రోమోలో వెల్లడి**
**ఇటీవలే ఇండస్ట్రీలో 21 ఏళ్లు పూర్తి చేసుకున్న విశాల్**
**త్వరలో నటి సాయి ధన్సికతో వివాహం**

యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విశాల్, తన ఆరోగ్యం గురించి ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టారు. సినిమాల్లో డూప్ సహాయం లేకుండా స్వయంగా స్టంట్లు చేసే ఆయన, ఈ క్రమంలో తన శరీరానికి ఏకంగా 119 కుట్లు పడ్డాయని వెల్లడించారు. ఈ విషయం తెలిసి ఆయన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వివరాల్లోకి వెళితే... విశాల్ త్వరలో 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పేరుతో ఒక పాడ్‌కాస్ట్ ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఇటీవల విడుదల చేశారు. ఈ ప్రోమోలో ఆయన మాట్లాడుతూ... "ఇప్పటి వరకు నేను సినిమాల్లో డూప్‌ను చూడలేదు. నా శరీరంలో నూట పంతొమ్మిది కుట్లు ఉన్నాయి" అని తెలిపారు. సినిమాల పట్ల, ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల పట్ల ఆయనకున్న అంకితభావానికి ఈ మాటలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, విశాల్ ఇటీవలే చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2004 సెప్టెంబర్ 10న విడుదలైన 'చెల్లమే' చిత్రంతో ఆయన నటుడిగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులు, గురువు యాక్షన్ కింగ్ అర్జున్, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభిమానుల ప్రేమ, ప్రోత్సాహమే తనను నడిపిస్తున్న బలమని విశాల్ పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించి, విశాల్ త్వరలోనే నటి సాయి ధన్సికను వివాహం చేసుకోబోతున్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కొత్త ప్రయాణాలు ప్రారంభిస్తున్న విశాల్, తన పాడ్‌కాస్ట్ ద్వారా మరెన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంటారని అభిమానులు ఎదురుచూస్తున్నారు.







## కె-ర్యాంప్ రేటింగ్స్‌పై నిర్మాత ఆవేదన

**కె-ర్యాంప్ మూవీ థాంక్స్ మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేసిన నిర్మాత రాజేశ్ దండా**
**సమీక్షకులు రేటింగ్ విషయంలో పక్షపాతం చూపిస్తున్నారని ఆవేదన**
**బాహుబలి అయినా 'కె- ర్యాంప్' అయినా సమీక్షకులు సమానంగా చూడాలని వినతి**

శనివారం విడుదలైన 'కె-ర్యాంప్' సినిమాకు తక్కువ రేటింగ్స్ రావడంతో నిర్మాత రాజేశ్ దండా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన మూవీ థాంక్స్ మీట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రేక్షకులను అలరించాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీశామని, ఇందులో లాజిక్స్ కోసం వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి ఒక్కరికీ వారి అభిప్రాయం ఉండొచ్చు కానీ పక్షపాతం మాత్రం సరికాదని ఆయన అన్నారు. కొందరు సమీక్షకులు ఒక సినిమాకు తక్షణమే రివ్యూలు ఇస్తున్నారు, మరికొన్ని సినిమాల విషయంలో మాత్రం గంటల తర్వాత రేటింగ్ నిర్ణయిస్తున్నారు. ఈ ద్వంద్వ ధోరణి ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న నిర్మాత కాబట్టి ఏం చేసినా భరిస్తాడని అనుకుంటున్నారా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నా ఒక్కరి బాధ కాదు, మా వంటి చిన్న నిర్మాతలందరి సమస్య అని రాజేశ్ దండా పేర్కొన్నారు. పక్షపాతం చూపడం తనకు బాధ కలిగిస్తుందన్నారు. బాహుబలి అయినా 'కె-ర్యాంప్' అయినా సమీక్షకులు సమానంగా చూడాలని కోరారు. సినిమా వినోదం కోసం తీశామని, ప్రేక్షకులే తమకు న్యాయనిర్ణేతలని వారే సినిమాను ముందుకు తీసుకెళ్తారని రాజేశ్ దండా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, సినిమా హీరో కిరణ్ అబ్బవరం కూడా నిర్మాత అభిప్రాయాన్ని సమర్థిస్తూ మాట్లాడారు.

